ఆరోగ్యవంతమైన సమాజం నిర్మిద్దాం

గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క

మానకొండూర్/తిమ్మాపూర్: ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి కృషి చేయాలని పంచాయతీరాజ్, స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. మానకొండూర్‌లోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో పోషణ ఆరోగ్య జాతర కార్యక్రమానికి శ్రీకా రం చుట్టారు. మంత్రులు సీతక్కతో పాటు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు అధికారులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. మంత్రి సీతక్క, కలెక్టర్ పమేలా సత్పతితో బతుకమ్మ ఆడారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించగా చిన్నారులు పూలతో మంత్రికి స్వాగతం పలికారు. . వైద్యఆరోగ్య శాఖ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలోని వివిధ రకాల స్టాల్స్‌ను పరిశీలించారు. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాలను తీర్చిదిద్దబోతున్నామని, పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ .. కార్యక్రమం కరీంనగర్ నుంచి మొదలు పెట్టడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా సంక్షేమాధికారి సరస్వతి, డీఆర్‌డీవో శ్రీధర్, జిల్లా వైద్యాధికారి సుజాత, తహసీల్దార్ రాజేశ్వరీ, ఎంపీడీవో వరలక్ష్మీ, సీడీపీవో శ్రీమతి, సబితా అంగన్‌వాడీ టీచర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



దివ్యాంగులతో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి



కోలాటం ఆడుతున్న మంత్రి సీతక్క, కలెక్టర్ పమేలా సత్పతి, తదితరులు

దివ్యాంగులను చిన్నచూపు చూడొద్దు

మానసిక దివ్యాంగులను చిన్నచూపు చూడొద్దని, వారిని దృఢంగా తయారు చేయాలని మంత్రి సీతక్క అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని మహాత్మానగర్‌లో స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల పాఠశాలను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి సోమవారం సందర్శించారు. పాఠశాలను నిర్వహిస్తున్న సీపీఐ నేత చాడ వెంకటరెడ్డిని అభినందించారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు కూర్చునేందుకు బెంచీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్కూల్ సమస్యలపై సమీక్ష చేయాలని సెక్రెటరీ వాకాటి కరుణ, కలెక్టర్‌కు సూచించారు. కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి, అధికారులు ట్రస్ట్ నిర్వాహకులు, సభ్యులు పాల్గొన్నారు.

మంత్రికి ఘన స్వాగతం....

మహాత్మానగర్ మిషన్ భగీరథ గెస్ట్‌హౌస్‌లో మంత్రి సీతక్క, ఎమ్మెల్యే కవ్వంపల్లితో పాటు జిల్లా అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఏఆర్ పోలీసులు తమకు రావాల్సిన సరెండర్, టీఏ ఇతర అలవెన్సులు రావడంలేదని సీతక్కను కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్తానని సమాధానమిచ్చారు. అనంతరం మహిళా ప్రాంగణాన్ని సందర్శించారు.

బీఆర్‌ఎస్ లీడర్లకు మహిళలంటే చులకన

బీఆర్‌ఎస్ లీడర్లకు మహిళలంటే చులకన అని, అందుకే మహిళా నేతలను సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. కరీంనగర్ పర్యటనలో భాగంగా మీడియాతో మాట్లాడారు. సహచర మంత్రి కొండా సురేఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా మంత్రులు, నేతలను బీఆర్‌ఎస్ సోషల్ మీడియా వేధిస్తుందని పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. రాజకీయాల్లో సొంతంగా ఎదిగిన మహిళా నేతలపై తప్పుడు ప్రచారాలు మంచివి కాదని హితవు పలికారు.



జమ్మికుంట: పట్టణంలోని యాక్సిస్ బ్యాంక్ ప్రాంతంలో విద్యుత్ స్తంభాన్ని చెట్టు కొమ్మలు కమ్మేస్తున్నాయి. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నా పట్టించుకోవాలని వాపోతున్నారు. ఇకనైనా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఈ సమస్యపై స్పందించాల్సిన అధికారి
సురేశ్, జమ్మికుంట టౌన్ ఏఈ, సెల్ నం : 9440811455

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

క్లుప్తంగా

శివకేశవాలయానికి దారి ఏర్పాటు చేయాలి

చొప్పదండి: పట్టణంలో నిజాం కాలం నాటి నక్షదారిని వెలికితీసి శివకేశవాలయానికి దారి ఏర్పాటు చేయాలని సమ్మక్క, సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. చొప్పదండి నుంచి ఆర్నకొండ గ్రామానికి ప్రస్తుతం ఉన్న వంద అడుగుల దారి ఏర్పాటు చేయక ముందే వివేకానంద చౌరస్తా నుంచి మరో నక్షా దారి ఉండేదన్నారు. గతంలో సుమారు పదిహేడు గుంటల మేర నక్షాలో భూమిని కబ్జా చేసినట్లు అధికారులు గుర్తించారని తెలిపారు. దారి నుండి శివకేశవాలయానికి వెళ్లడానికి కొల్లెం మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు దారి ఇవ్వడానికి ముందుకు రాగా నక్షా దారి వెలికితీయకపోవడంతో వృథాగా మారిందన్నారు. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి కబ్జాకు గురైన నక్షా దారిని వెలికితీసి పట్టణ ప్రజలకు ఉపయోగకరంగా దారి ఏర్పాటు చేయాలని, పట్టణ శివారులోని దేవాలయాలకు, శ్మశాన వాటికకు సంబంధం లేకుండా వెళ్లడానికి దారి ఉపయోగపడుతుందని తెలిపారు. వెంటనే సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాల అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఒకసారి సర్వే అండ్ ల్యాండ్ రికార్డుశాఖ అధికారులు నక్షా దారిని వెలికితీసినా దాన్ని ఆ శాఖ జాయింట్ డైరెక్టర్ సర్వే చేయాలని దరఖాస్తులు పెడుతూ సర్వేను అడ్డుకుంటున్నారని విమర్శించారు.

రైతు వ్యతిరేక విధానాలు అవలంబించొద్దు

ఇల్లందకుంట: రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు చెల్పూరి రాములు అన్నారు. సోమవారం ఇల్లందకుంట మండలం వంతడ్పుల గ్రామంలో వరి పొలాలను పరిశీలించారు. రైతు సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే మార్గమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వరికి రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చాక సన్నాలకు మాత్రమే బోనస్ ఇస్తామనడం సిగ్గుచేటన్నారు. మేనిఫెస్టోలోని హామీలను వెంటనే అమలుచేయాలని లేదంటే రైతు, రైతుకూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. లో రైతు సంఘం నాయకులు రవి, ఆరెల్లి ఓదెలు,సప్పి, శ్రీనివాస్, విక్రమ్, వెంకటేశ్వర్లు, కొమురయ్య, రాజయ్య,తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

చిగురుమామిడి: మండలంలో బీజేపీ సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు పైడిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో సభ్యత్వ నమోదుపై సమీక్షా సమాశేం నిర్వహించారు. ప్రతి బూత్‌లో కనీసం 200 మంది సభ్యత్వం తీసుకునేలా ప్రోత్సహించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కంది శంకర్, సభ్యత్వ నమోదు కన్వీనర్ అచ్చ రవీందర్, నాయకులు కూన ముత్తయ్య, బొమ్మగాని మ ధుసూదన్, రమాకాంత్‌రెడ్డి, సంపత్, శ్రీనివాస్, భీమర లక్ష్మణ్, ఆరేల్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పైడిపెల్లి మల్లేశం, మెహన్, రాజు లతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

నియామకం

శంకరపట్నం: రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఎన్నికలు సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా శంకరపట్నంకు చెందిన చల్ల ఐలయ్య జాయింట్ సెక్రెటరీగా నియామకమయ్యారు. ఈసందర్భంగా రైస్‌మిల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గణపతిరెడ్డి నియామకపత్రం అందజేశారు.

రైతు సంక్షేమమే సొసైటీల లక్ష్యం



మాట్లాడుతున్న చైర్మన్ తిరుపతిరెడ్డి



మాట్లాడుతున్న చైర్మన్ మధుకర్ రెడ్డి

సైదాపూర్: రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా సహకార సంఘాలు పనిచేస్తున్నామని సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం వెన్కెపల్లి విశాల సహకార సంఘం అర్ధవార్షిక మహాసభ చైర్మన్ తిరుపతిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రుణాలు ఇస్తున్నామని రైతులు సకాలంలో చెల్లిస్తే సంఘం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వ్యవసాయ అనుబంధ వృత్తులకు రుణాలు ఇస్తున్నామని, సకాలంలో రుణాలు చెల్లించడంలో జిల్లాలోనే వెన్కెపల్లి సంఘం ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇప్పటి వరకు ఎరువులు, విత్తనాలకు కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సంఘంలో వృథా ఖర్చును తగ్గించుకోవాలని పలువురు రైతులు సూచించారు. కార్యక్రమంలో సహకార సంఘం ప్రత్యేకాధికారి శ్రీనివాస్, డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సంఘం అభివృద్ధికి రైతులు డిపాజిట్ చేయాలి

శంకరపట్నం: సహకార సంఘం అభివృద్ధికి రైతులు డబ్బులు డిపాజిట్ చేయాలని చైర్మన్ మధుకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాడికల్‌లో సహకార సంఘం సమావేశం సమావేశంలో మాట్లాడారు. సంఘం ఆర్థిక లావాదేవీలను సీఈఓ వీరస్వామి చదివి వినిపించారు. రుణాలు తీసుకున్న వారందరికి రుణమాఫీ డబ్బులు మంజూరయ్యాయని, రైతుల అభివృద్ధికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్వరలో సంఘం ఆధ్వర్యంలో పెట్రోల్‌బంక్ ఏర్పాటు చేయనున్నామని, స్థలం కొనుగోలుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. ఈకార్యక్రమంలో వైస్‌చైర్మన్ వెంకటరమణారెడ్డి, సభ్యులు రాములు, సత్యనారాయణ, పద్మ, ప్రవీణ్, రవి, రైతులు పాల్గొన్నారు.

సంఘాల అభివృద్ధికి తోడ్పడాలి

మానకొండూర్: మండలంలోని దేవంపల్లి, మానకొండూర్ సొసైటీల సాధారణ మహాసభ సమావేశాలు సోమవారం సంఘం అధ్యక్షుడు నల్ల గోవిందరెడ్డి, ఉపాధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి అధ్యక్షన నిర్వహించాఉ. సంఘంలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే సంఘ మరింతగా ముందుకు వెళ్తుందన్నారు. సభ్యుల కృషితోనే సంఘాభివృద్ధి సాధ్యమిన, సభ్యుల సమస్యలకు సమాధానం తెలిపారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శులు మల్లికార్జున్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, సంఘ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో ప్రిన్సిపాల్ లవీనా, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ సునీత, ఫిజికల్ డైరెక్టర్ శిరీష

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

గన్నేరువరం: పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు గుండ్లపల్లి మహాత్మాజ్యోతిబాపూలే పాఠశాలకు చెందిన 13 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్స్‌పాల్ లవీనా, అసిస్టెంట్ ప్రిన్స్‌పాల్ సునీత, ఫిజికల్ డైరెక్టర్ పి. శిరీష తెలిపారు. ఎంపికైనా క్రీడాకారులను సోమవారం అభినందించారు. కరీంనగర్‌లో జరిగిన జిల్లాస్థాయి అండర్‌-17 విభాగంలో బి.లోహిత, ఇ.అక్షర, కె. కీర్తన, ఎం.అమూల్య, పి.శ్రీహర్ష, పి.పూర్ణిమ, అండర్‌-14 విభాగంలో ఎం.రచన, టి.కారుణ్య, కె.సిరిచందన, వి.శివాని, సీహెచ్.రిషిత, టి.పరిమళ, బి.శ్రీక్ష ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని, ప్రతిభ కనబరిచి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. స్వల్ప వ్యవధిలో పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక కావడంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ శిరిష ఈ సందర్భంగా అభినందించారు.

విద్యార్థులకు షూ అందజేత



షూ పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం శారద, టీచర్లు

గన్నేరువరం: మండలంలోని జంగపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ పమేలా సత్పతి చొరవతో షూ, సాక్స్ అందజేసినట్లు హెచ్ఎం శారద తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్‌కు హెచ్‌ఎం, టీచర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రేబిస్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించామని, కుక్కలు, కోతులు, గబ్బిలాలు, ఇతర పెంపుడు జంతువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించామన్నారు.

ముమ్మరంగా విరాళాల సేకరణ



విరాళాలు సేకరిస్తున్న సభ్యులు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో గ్రామదేవతలు, శ్రీహనుమాన్ ఆలయాల పునర్నిర్మాణానికి గ్రామస్తులు, వ్యాపారులు దేవాలయాల నిర్మాణ కమిటీ సభ్యులకు ముమ్మరంగా విరాళాలు అందజేస్తున్నారు. సోమవారం దాతలు రూ.మూడులక్షలు విరాళంగా అందజేశారని కమిటీ సభ్యులు తెలిపారు. విరాళాలు అందజేసిన దాతలకు కమిటీ సభ్యులు ధన్యావాదాలు తెలియజేశారు.

డివైడర్‌పైకి దూసుకెళ్లిన కారు



తిమ్మాపూర్: మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట రాజీవ్ రహదారిపై ఓ కారు డివైడర్‌పైకి దూసుకెళ్లింది. ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే సమయంలో అతి వేగం కారణంగా అదుపు తప్పి డివైడర్‌పైకి వెళ్లి ఆగింది. డివైడర్ దాటి వెళ్లి ఇతర వాహనాలను ఢీకొన్నా.. ఇతర వాహనం కారును ఢీకొట్టిన ప్రాణ నష్టం జరిగేదని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సురేశ్, మల్లికార్జున్ సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. ఎవరికీ గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం



పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ గుర్రం నీరజ

చొప్పదండి: పట్టణంలోని గుమ్లాపూర్ ఎక్స్ రోడ్డు నుంచి సెంట్రల్ లైటింగ్ రోడ్డుపై గుంతల మరమ్మతు పనులను చేపట్టినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ తెలిపారు. సోమవారం మరమ్మతు పనులను ప్రారంభించారు. ఇటీవల వర్షాలకు రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా పనులు చేస్తున్నామని, దసరా లోపు మరమ్మతు పనులు పూర్తి చేస్తామని మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గుర్రం హన్మంతరెడ్డి, కస్తూరి శుభశేఖర్, గుంటి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

అవయవదానంపై చైతన్యం రావాలి

వీణవంక: ఎంతకాలం బతికామన్నది కాదు సమాజానికి ఏం చేశామన్నదే ముఖ్యమని, ఆవాల మణెమ్మ మృతదేహాన్ని మెడికల్ కళాశాలకు ఇవ్వడం గొప్ప విషయమని మాజీ మంత్రి విజయ రమణారావు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు అన్నారు. మండలంలోని కొండపాక గ్రామంలో సోమవారం మాజీ ఎంపీటీసీ మణెమ్మ సంస్మరణసభలో మాట్లాడారు. అవయవదానంపై సమాజంలో చైతన్యం రావాలి అన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ రవీందర్‌సింగ్, బీఆర్‌ఎస్ నాయకులు మాడ సాదవరెడ్డి, ముసిపట్ల తిరుపతిరెడ్డి, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు స్టాలిన్, కార్మిక నాయకులు సామ్రాజ్యంఉన్నారు.

విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు సోమవారం లిప్టింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మనోజ్‌కుమార్, రాజశేఖర్, సాయికిరణ్, శ్రీనివాస్, మల్లేశం, పొన్నం శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

క్రైం వార్తలు

కేసు నమోదు

జమ్మికుంట: పోలీసుల విధులకు దాటంకం కలిగించిన ఇద్దరిపై కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వరంగంటి రవి సోమవారం తెలిపారు. మున్సిపల్ పరిధి కొత్తపల్లి వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్‌ను అనుమతి పత్రాలు చూపించాలని కోరగా మండలంలోని తనుగులకు చెందిన డ్రైవర్ నిమ్మకాయల ధనుష్, యాజమాని విలాసాగర్ గ్రామానికి చెందిన రాచపల్లి తిరుపతి హోంగార్డులు వెంపటి శ్రీనివాస్, జలీల్ విధులకు ఆటంకం కలిగించారని ఈమేరకు కేసు నమోదు చేశామన్నారు.

దాడిచేసిన వ్యక్తిపై..

మండలంలోని బిజిగిరిషరీఫ్ గ్రామానికి చెందిన మాదాసు కిరణ్ అన్న చంద్రమౌళిని బూతులు తిడుతూ ఇనుపరాడ్డుతో దాడి చేశాడు. గాయాలపాలైన చంద్రమౌళి ఫిర్యాదుతో కేసునమోదు చేశామన్నారు.

కులం పేరుతో దూషించిన..

కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. మండలంలోని నగురంకు చెందిన కవ్వంపల్లి లలిత మహిళా సంఘంలో సభ్యురాలు. గ్రామానికి చెందిన పాసికంట రాణి సంఘం సీఏగా పని చేస్తుంది. లలిత సీఏ ఇంటికెళ్లి లోన్ లావాదేవీలపై మాట్లాడగా రాణి భర్త తిరుపతి కులం పేరుతో దూషించాడు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు.

సన్మానం- బాధ్యతల స్వీకరణ

హుజూరాబాద్: పట్టణ శివారులోని ఏసీపీ కార్యాలయ ఆవరణలో కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఏసీపీ శ్రీనివాస్ సోమవారం అభినందించి సత్కరించారు. హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని లోక్ అదాలత్ ద్వారా 2136 కేసుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లను అభినందించారు. కార్యక్రమంలో టౌన్ సీఐ తిరుమల్‌గౌడ్, రూరల్ సీఐ పులి వెంకట్‌గౌడ్, జమ్మికుంట సీఐ వరగంటి రవి, జమ్మికుంటరూరల్ సీఐ కిషోర్, ఎస్ఐలు యూనస్ అహ్మద్‌అలీ, సీహెచ్ తిరుపతి, తోట తిరుపతి తదితరులు ఉన్నారు. హుజూరాబాద్ ఎస్ఐ యూనస్ అహ్మద్‌అలీని ఏసీపీ శ్రీనివాస్ అభినందించారు. మండలంలోని సింగపూర్ గ్రామం సమీపంలో ఆటోను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్లడంతో ఒకరు మృతిచెందారు. పోలీసులు చాకచక్యంతో కేసును చేదించారు. ఏసీపీ ఆదేశాల మేరకు టౌన్ సీఐ తిరుమలగౌడ్, ఎస్ఐ సాంకేతిక టెక్నాలజీతో యాక్సిడెంట్ చేసిన వాహనం కోసం పలు ప్రాంతాల్లో గాలించారు. నిర్మల్ సమీపంలో లారీని పట్టుకున్నారు. కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు ప్రమదం జరిగిన కొన్ని రోజులకే ఛేదించారు. ఈమేరకు ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ సంపత్, హోంగార్డు రవిలను అభినందించి నగదు రివార్డు అందజేశారు.

జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ పరిధి, మండలంలోని గ్రామాలకు సంబంధించి అత్యధిక పెండింగ్ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించిన టౌన్ సీఐ వరంగంటి రవి, పోలీసులను ఏసీపీ శ్రీనివాస్‌జీ అభినందించారు. శాలువాలతో సన్మానించారు. హెడ్ కానిస్టేబుళ్లు మోహన్, శ్రీనివాస్, పీసీ మల్లయ్య, హోంగార్డు అశోక్‌కు అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు

రామడుగు: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నుంచి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ వనజతో పాటు పలువురు ఉపాధ్యాయులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు తమ అనుభవాలను పంచుకున్నారు.

వీణవంక తహసీల్దార్‌గా శ్రీనివాస్

వీణవంక: వీణవంక తహసీల్దార్‌గా గుర్రం శ్రీనివాస్ ఇటీవల బాధ్యతలు చేపట్టగా మండలంలోని కాంగ్రెస్ నాయకులు సోమవారం ఆయనను కలిసి సన్మానించారు. సీనియర్ నాయకులు సాహెబ్‌హుస్సేన్, కొంరయ్య, కొండాల్‌రెడ్డి, పైడికుమార్, ఉపేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రాంరెడ్డి, మహేందర్, మల్లయ్య, కొంరయ్య, చొక్కారావు ఉన్నారు.

మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా..

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన బొమ్మరవేని తిరుమలతిరుపతిని సోమవారం వెలిచాల గ్రామానికి చెందిన ముదిరాజ్ యుజన విభాగం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మల్లెవేణి మహేందర్, నార్ల శ్రీకాంత్ పలువురు పాల్గొన్నారు.

● స్వచ్ఛభారత్

గన్నేరువరం: నెహ్రూ యువకేంద్రం, యువ చైతన్య యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గన్నేరువరంలో సోమవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. అధ్యక్షుడు అనిల్‌రెడ్డి మాట్లాడుతూ.. స్వచ్ఛత, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి మన ఇంటిలాగే దేశాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

జమ్మికుంట: స్వచ్ఛతాహీ సేవలో భాగంగా రైల్వే స్టేషన్‌ఆవరణలో మున్సిపల్ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పట్టణంలోని బస్టాండ్‌లో చెత్తాచెదారం తొలగించారు. అనంతరం పరిశుభ్రతపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు.

● మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ జన్మదిన వేడుకలు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామం కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల, వీఎస్ఆర్ డిగ్రీ కాలేజీలో సోమవారం మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కిట్స్ కళాశాల డైరెక్టర్ శంకర్, కళాశాల రిజిస్ట్రార్ వి. రాజేశ్వర్‌రావు, డిగ్రీ కళాశాల ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ రజిత, అధ్యాపకులున్నారు.

సైదాపూర్: బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీచేశారు. పార్టీ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, వెన్నంపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు బిల్లా వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ ప్రదాన కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షుడు రవిందర్‌గౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, మండలంలోని నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పౌరహక్కుల దినోత్సవం

శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లిలో సోమవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. నాయకుడు వంతడ్పుల సతీష్ మాట్లాడారు. జాతరలో విధులు నిర్వహిస్తుంటే బీసీ వర్గానికి చెందిన ఓ వ్యక్తి కులవివక్షత చూపించారని ఆశా కార్యకర్త అధికారులకు విన్నవించింది. చెరువుల కింద ఉన్న ప్రభుత్వ భూములను దళితులకు కేటాయించాలని తహసీల్దార్‌ను వేడుకున్నారు. తహసీల్దార్ భాస్కర్, ఎంఈఓ లక్ష్మీనారాయణ, ఏఎస్సై సుధాకర్, సంఘం అధ్యక్షుడు సుధీర్ పాల్గొన్నారు.

చిగురుమామిడి: గునుకులపల్లెలో పౌరహక్కుల దినోత్సవ గ్రామసభకు అధికారులు డుమ్మా కొట్టారు. దళిత, అంబేడ్కర్ సంఘాల నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఎంపీఓ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, పంచాయతీ కార్యదర్శులు మాత్రమే హాజరయ్యారు. మండల స్థాయి ముఖ్య అధికారులెవరూ హాజరుకాలేదు. గైర్హాజర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

గన్నేరువరం: మండలంలోని జంగపల్లి గ్రామంలో సోమవారం అధికారులు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. అంటరానితనం నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఆర్ఐ రజినీకాంత్‌రెడ్డి, కార్యదర్శి సంపత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముందస్తు బతుకమ్మ వేడుకలు



గన్నేరువరం: గుండ్లపల్లిలోని మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో సోమవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ప్రిన్స్‌పాల్ లావీనా, టీచర్లు స్కూల్ సిబ్బందికి పండుగను పురస్కరించుకొని చీరలు పంపిణీ చేశారు.